ప్రమాదకరంగా హోర్డింగ్స్

పాత భవనాలపై ఏర్పాటు
- నిబంధనలు పాటించని యాడ్ ఏజెన్సీలు
- పట్టించుకోని అధికారులు


బాన్సువాడలో ఓ పాత భవనంపై ఏర్పాటు చేసిన హోర్డింగ్

బాన్సువాడ : బాన్సువాడ పట్టణంలో హోర్డింగ్‌లు ప్రమాదకరంగా మారాయి. పాత భవనాలపై భారీ స్థాయిలో ఏర్పాటు చేస్తుండగా, ట్రాన్స్‌ఫార్మర్లను ఆనుకునే హోర్డింగ్‌లు పెడుతున్నారు. నిబంధనలు పాటించేలా నియంత్రించాల్సిన అధికారులు వ్యాపారులతో కలిసి పోవడంతోనే పట్టణంలో హోర్డింగ్‌లు ప్రమాదకరంగా మారాయనే ఆరోపణలున్నాయి. పట్టణంలో హోర్డింగ్‌ల ఏర్పాటులో యాడ్ ఏజెన్సీలు కనీస నిబంధనలు పాటించడం లేదు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటూ ఏర్పాటు చేయాలి. కానీ తమకు అధికంగా గిట్టుబాటు అయ్యే స్థలం ఉంటే చాలు నిబంధనలను పక్కనపెట్టి హోర్డింగ్‌లు ఏర్పాటు చేస్తున్నారు. హోర్డింగ్ ఏర్పాటు చేసే భవనాల సామర్థ్య సర్టిఫికెట్‌ను పురపాలక సంస్థ కార్యాలయంలో అందజేయాల్సి ఉంది. కానీ పురాతన భవనాలపై కూడా హోర్డింగ్‌లు పెడుతుండడంతో ప్రమాదాలకు అవకాశం ఉంది. పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తా, బోధన్ రోడ్డు, తాడ్కోల్ రోడ్డు, కామారెడ్డి రోడ్డులోని తదితర ప్రాంతాల్లో పాత భవనాలపై భారీ హోర్డింగ్‌లు ఏర్పాటు చేయడం గమనార్హం. బోధన్ రోడ్డులో ఓ చోట ట్రాన్స్‌ఫార్మర్ పక్కనే హోర్డింగ్ ఏర్పాటు చేశారు. ట్రాన్స్‌ఫార్మర్ పక్కనే హోర్డింగ్‌లు ఏర్పాటు చేయడం వింతేమీ కాదు అని అధికారులే అంటున్నారు. ఈదురు గాలులు, భారీ వర్షాలతో హోర్డింట్‌లు ట్రాన్స్‌ఫార్మర్‌లపై పడితే పరిస్థితి ఏమిటో అధికారులే చెప్పాలి. అంతేకాకుండా ఒకటికి మింటి హోర్డింగ్‌లే ఏర్పాటు చేయాల్సి వస్తే, రెండింటి నడుమ కనీసం 50 మీటర్ల దూరం ఉండాలి. కానీ బాన్సువాడ పట్టణంలో చాలా చోట్ల పక్క పక్కనే ఉన్నాయి. ఇక హోర్డింగ్‌లపై లైట్లు ఏర్పాటు చేయడంపైనా నిబంధనలు ఉన్నాయి. కానీ పట్టణంలో మాత్రం ఇవేమి అమలు కావడం లేదు. పట్టణంలో ప్రమాదకరంగా, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న హోర్డింగ్‌లను తొలగించాలని పట్టణ వాసులు కోరుతున్నారు. దీనిపై వివరణ కోరేందుకు మున్సిపల్ కమిషనర్‌ను ఫోన్‌లో సంప్రదించగా స్పందించలేదు.

కాళోజీకి ఘన నివాళి


జిల్లా గ్రంథాలయంలో నివాళులు అర్పిస్తున్న చైర్మన్, సిబ్బంది


తాడ్వాయి గ్రంథాలయంలో..

నిజాంసాగర్/తాడ్వాయి/భిక్కనూరు/కామారెడ్డి టౌన్: ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతిని జిల్లాలోని పలుగ్రామాల్లో శనివారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నిజాంసాగర్ నవోదయ పాఠశాల, తాడ్వాయి గ్రంథాలయంలో, భిక్కనూర్ సౌత్ క్యాంపస్, సిద్దరామేశ్వరనగర్‌లో, జిల్లా గ్రంథాలయంలో కాళోజీ జయంతి నిర్వహించారు.


నిజాంసాగర్‌లోని నవోదయ విద్యాలయంలో..


భిక్కనూరులోని సౌత్‌క్యాంపస్‌లో ..

క్లుప్తంగా

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

బాన్సువాడరూరల్: హెచ్ఐవీ, ఎయిడ్స్, డెంగీ, మలేరియా, టైఫాయిడ్‌లాంటి వ్యాధులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్లు సంతోష్‌రెడ్డి, శ్రీలత సూచించారు. శనివారం మండలంలోని తాడ్కోల్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఎయిడ్స్‌కు మందు లేదని, నివారణ ఒక్కటే మార్గమన్నారు. దోమలు వృద్ధి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఏఎస్ఎం కల్పన, తిరుమలేశ్, సర్పంచ్ కుమ్మరి రాజమణి రాజు, సొసైటీ చైర్మన్ గంగుల గంగారాం పాల్గొన్నారు.

సంపూర్ణ సురక్ష కార్యక్రమం



నాగిరెడ్డిపేట: నాగిరెడ్డిపేట మండల కేంద్రం గోపాల్‌పేటలో ఎల్లారెడ్డి సీహెచ్‌సీ (కమ్యూనిటీ హెల్త్ సెంటర్)సిబ్బంది శనివారం సంపూర్ణ సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. వైద్య సిబ్బంది ఆటో యూనియన్ ఆధ్వర్యంతో పలువురు ఆటోడ్రైవర్లకు హెచ్ఐవీతోపాటు పలురకాల రక్తపరీక్షలు చేశారు. గ్రామంలోని పలువురు చిన్నారులకు బయోలాజికల్ టెస్టులు చేశారు. సిబ్బంది గోపాల్, రమేష్, సాయిబాబు పాల్గొన్నారు.

రూ.2 లక్షల రుణమాఫీ కాంగ్రెస్‌తోనే సాధ్యం



బాన్సువాడ : వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే రూ.రెండు లక్షల రుణమాఫీ చేస్తామని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొంతురాం కాశీరాం అన్నారు. శనివారం బీర్కూర్ మండలం కిష్టాపూర్‌లో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ఓ హోటల్‌లో బజ్జీలు వేశారు. కాసుల రోహిత్, పుల్లని పీరయ్య, సత్యం, సాయిలు, మాణిక్, విఠల్, మంద హన్మండ్లు, గంగాధర్, నబీ, హసన్, శంకర్, నగేష్, రవి, కృష్ణకుమార్, రమేష్, గంగారం ఉన్నారు.

సదాశివనగర్‌కు పీఆర్ డీఈఈ కార్యాలయం



సదాశివనగర్ : సదాశివనగర్ మండల కేంద్రానికి పీఆర్ డీఈఈ కార్యాలయం మంజూరు అయినట్లు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మహేందర్ రెడ్డి, సర్పంచ్ బద్దం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఉన్న భవనంలో తాత్కాలికంగా కార్యాలయం కొనసాగించనున్నట్లు తెలిపారు. శనివారం ఆ భవనాన్ని పరిశీలించారు. పీఆర్ డీఈఈ కార్యాలయం మంజూరు చేసిన ఎమ్మెల్యే జాజాల సురేందర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఉప సర్పంచ్ రవి, ఎంపీటీసీ బీరయ్య, వీడీసీ చైర్మన్ కుమ్మరి రాజు, నాయకులు అశోక్ రెడ్డి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో పలువురి చేరిక



రాజంపేట: మండలంలోని ఆరెపల్లి గ్రామానికి చెందిన పలువురు శనివారం బీజేపీ కామారెడ్డి అసెంబ్లీ ఇన్‌చార్జి కాటిపల్లి వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. గంగారెడ్డి, పిట్ల శ్రీను, బక్కి సంధ్య, కంకణాల సిద్దరాములు, సంతోష్, మనోహర్ పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక

కామారెడ్డి టౌన్ : కామారెడ్డి వాసవికాలనీలో గణేష్ సేనా మండలి నూతన కార్యకవర్గాన్ని వార్డు కౌన్సిలర్ కారంగుల అంజల్‌రెడ్డి సమక్షంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రాజేష్, ఉపాధ్యక్షులుగా సతీష్, కార్యదర్శిగా హరీష్, సహాయ కార్యదర్శిగా కిరణ్, కోశాధికారిగా లక్ష్మీకాంత్, సలహాదారులుగా ఆంజనేయులు, చంద్రమోహన్‌ను ఎన్నుకున్నారు.

అంచనూర్‌లో వైద్య శిబిరం



దోమకొండ : మండలంలోని అంచనూర్‌లో శనివారం ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించినట్లు ఆయుర్వేద వైద్యులు వెంకటేశ్వర్లు తెలిపారు. 136 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. సర్పంచ్ బురాని సమత, ఫార్మసిస్ట్ శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలి


రాజంపేటలో మాట్లాడుతున్న ఎస్సై సంపత్


మాందాపూర్‌లో మాట్లాడుతున్న ఎస్సై సాయిరెడ్డి

రాజంపేట : వినాయక ఉత్సవాలు, మిలాద్-ఉన్-నబీ పండగలను శాంతియుతంగా జరుపుకోవాలని సీఐ తిరుపయ్య, ఎస్సై సంపత్ కోరారు. శనివారం రాజంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో యవజన సంఘాలతో కలిసి శాంతి సమావేశాన్ని నిర్వహించారు. నిమజ్జనం సమయంలో డీజేలకు అనుమతి లేదన్నారు.

బీబీపేట : పండుగను ప్రశాంతవంతమైన వాతావరణంలో జరుపుకోవాలని ఎస్సై సాయిరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని మాందాపూర్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గణేశ్ మండపాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తీసుకోవాలనిన్నారు. ఉపసర్పంచ్ బాపురెడ్డి, ఎంపీటీసీ లక్ష్మారెడ్డి, తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

త్రిలింగేశ్వరాలయానికి విరాళం


చెక్కును అందజేస్తున్న విఠల్

నాగిరెడ్డిపేట : మండలంలోని తాండూర్ గ్రామానికి చెందిన కాముని విఠల్ గ్రామంలోని త్రిలింగేశ్వరాలయానికి రూ.55,916 విరాళం అందజేశారు. విఠల్ మెదక్ జిల్లా జోగిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలుగు లెక్చరర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఇటీవల ప్రభుత్వం కాంట్రాక్ట్ లెక్చరర్లను రెగ్యులరైజ్ చేయడంతో విఠల్ ఉద్యోగం రెగ్యులర్ అయింది. దీంతో ఆయనకు వచ్చిన మొదటి నెల వేతనాన్ని ఆలయ అభివృద్ధి కోసం అందజేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు దత్తు, సభ్యులు పాల్గొన్నారు.

మత్స్య సహకార సొసైటీలు ఏర్పాటు చేస్తాం


పిట్టల రవీందర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

కామారెడ్డి టౌన్: త్వరలోనే ప్రతి గ్రామంలో మత్స్య సహకార సొసైటీ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని రాష్ట్ర మత్స్యశాఖ ఫెడరేషన్ చైర్మన్ పిట్టల రవీందర్ అన్నారు. ఆదివారం కామారెడ్డిలో నిర్వహించిన జిల్లాస్థాయి మత్స్య సహకార సంఘం సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 18 ఏళ్లు నిండి ప్రతీ ఒక్కరికి సభ్యత్వం ఇస్తామన్నారు. పాత సొసైటీలను విభజించి కొత్త సొసైటీలు ఏర్పాటు చేస్తామన్నారు. ప్రభుత్వం అధికారికంగా గుర్తించిన మత్స్యకార కుటుంబంలో ఒక్కరికైనా సొసైటీలో సభ్యత్వం కలిస్తామని హామీ ఇచ్చారు. జిల్లాలో నీటి వనరులు సరిపోయినంత ఉన్న గ్రామాల్లో సభ్యత్వం తక్కువ ఉందని నూతన సొసైటీ ఏర్పాటు చేస్తామన్నారు. కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా 220 మత్స్య పారిశ్రామిక సహకార సొసైటీలు ఉన్నాయన్నారు. ప్రతినిధులు విఠల్, సాయికుమార్ తదితరులున్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

లింగంపేట : రాష్ట్ర మత్స్య సహకార చైర్మన్ పిట్టల రవీందర్‌ను శనివారం లింగంపేట మండలానికి చెందిన పలువురు ముదిరాజ్ నాయకులు కామారెడ్డిలో కలిశారు. తమ సమస్యలను ఆయనకు వివరించారు. సాయికిరణ్, మనోజ్, సంద బాలయ్య, మార్గం సాయిలు, పర్వయ్య ఉన్నారు.

అధికారంలోకి రాగానే హామీల విస్మరణ


మాట్లాడుతున్న బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు బాల్‌రాజు

భిక్కనూరు : బీఆర్ఎస్ నేతలు పథకాలను ఆశ చూపి అధికారంలోకి రాగానే వాటికి అమలు చేయకుండా విస్మరిస్తున్నారని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు బక్కిడి బాల్‌రాజు అన్నారు. శనివారం ఆయన భిక్కనూరులో మాట్లాడారు. బీసీ,ఎస్సీ ఎస్టీల ఓట్లను అధికారంలోకి రావడానికి మాత్రమే వాడుకుంటున్న పార్టీలు వారి సంక్షేమం కోసం ఎలాంటి చర్యలు చేపట్టడం లేదున్నారు. దళితులకు మూడు ఎకరాల భూమి, డబుల్ బెడ్‌రూం, కొత్త రేషన్‌కార్డుల జారీ, నిరుద్యోగ భృతి, కేజీ టు పీజీ ఫ్రీ ఎడ్యుకేషన్, ఇంటికో ఉద్యోగం వంటి ఎన్నో హామీలను నెరవేర్చకుండా మోసం చేసిందన్నారు. మళ్లీ ఎన్నికలు రాగానే కొత్త పథకాలతో ప్రజలను మరోసారి మోసం చేసేందుకు సీఎం కేసీఆర్ కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. కామారెడ్డి నుంచి పోటీకి వస్తున్న కేసీఆర్‌కు బహుజనులు గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. తమ్మడి స్వామి, కర్రొల్ల రాజు, ద్యాగల నవీన్, నర్సింగ్ రావు, విష్ణు, మహిపాల్, వేణు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని వినతి

బిచ్కుంద(జుక్కల్): వచ్చే పార్లమెంటు సమావేశాల్లో బీఆర్ఎస్ ఎంపీలు వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించే విధంగా కృషి చేయాలని కోరుతూ శనివారం ఎమ్మెల్యే హన్మంత్ సింధేకు ఎమ్మార్పీఎస్ నాయకులు వినతి పత్రం అందించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటి మాట్లాడుతూ వర్గీకరణ కోసం ముఖ్యమంత్రి అసెంబ్లీలో రెండు సార్లు తీర్మానం చేసి కేంద్రానికి పంపినా ఎలాంటి స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సాయన్న, మోహన్, రాజేష్, హన్మండ్లు పాల్గొన్నారు.

ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పాల్గొనాలి

తాడ్వాయి : చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో ప్రజాప్రతిపనిధులు పాల్గొనాలని చాకలి ఎస్సీ సాధన సమితి జిల్లా అధ్యక్షుడు సీహెచ్ రాజయ్య డిమాండ్ చేశారు. ఆయన శనివారం తాడ్వాయిలో మాట్లాడారు. ప్రభుత్వం ఐలమ్మ వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలని ప్రకటించినా ప్రజాప్రతినిధులు ఎందుకు పాల్గొనడం లేదన్నారు. అధికారులు మాత్రమే నామమాత్రంగానే వర్ధంతి నిర్వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల భిక్షాటన



కామారెడ్డి టౌన్: తమను క్రమబద్ధీకరణ చేయాలని నేషనల్ హెల్త్ మిషన్ ఎంప్లాయిస్ కాంట్రాక్ట్ ఉద్యోగులు చేపట్టిన సమ్మె శనివారంతో 10వ రోజుకు చేరుకుంది. ఉద్యోగులు జిల్లా కేంద్రంలో భిక్షాటన చేసి నిరసన వ్యక్తం చేశారు. మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్ దశరథ్, రాజు, సవిత, గీత సిద్ధార్థ గౌడ్, అఖిల్ గౌడ్, విద్యాసాగర్ గౌడ్, దివ్య, వరలక్ష్మి, సంధ్య, అనిత, వెంకటరమణ, సులోచన పాల్గొన్నారు.

రాజరాజేశ్వరాలయంలో పూజలు



ఎల్లారెడ్డిరూరల్: ఎల్లారెడ్డి మండలం వెల్లుట్లపేట శివారులోని చెనింగ రాజరాజేశ్వరాలయంలో శనివారం స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు పూజలను నిర్వహించారు. గణపతి, బాలకిషన్ శివకుమార్ తదితరులున్నారు.

గోపాల్‌పేటలో కుంకుమార్చన



నాగిరెడ్డిపేట: శ్రావణమాసం పురస్కరించుకొని నాగిరెడ్డిపేట మండలకేంద్రం గోపాల్‌పేటలో శనివారం ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో మహిళలు సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని వైశ్యసంఘం కల్యాణ మండపంలో మహిళలు వాసవిమాత చిత్రపటాన్ని ఉంచి ప్రత్యేకపూజలు చేశారు.

చుక్కాపూర్ లక్ష్మీనర్సింహ ఆలయంలో..



మాచారెడ్డి: మండలంలోని చుక్కాపూర్ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి శ్రావణ చివరి శనివారం సందర్భంగా భక్తులు భారీగా తరలివచ్చారు. ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ శనిగరం కమలాకర్‌రెడ్డి, ఈవో శ్రీధర్, అర్చకులు నరసింహచార్యులు, శ్రీనివాసచార్యులు, పరందామాచార్యులు, సంజీవచార్యులు ఉన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల వంటావార్పు


రోడ్డుపై భోజనం చేస్తున్న ఉద్యోగులు

కామారెడ్డి టౌన్ : తమను రెగ్యూలర్ చేయాలని డిమాండ్ చేస్తూ చేపడుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మె శనివారంతో 13వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం ముందు సమ్మె శిబిరంలో వంటావార్పుతో నిరసన తెలిపారు. వంటలు చేసుకుని రోడ్డుపై భోజనాలు చేశారు. ఎస్ఎస్ఏ ఉద్యోగులు జేఏసీ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ ఇన్ని రోజులుగా సమ్మె చేస్తున్న విద్యాశాఖ, ప్రభుత్వం పట్టించుకోక పోవడం దారుణమాన్నరు. ప్రత్యేక తెలంగాణ వస్తే తమకు న్యాయం జరుగుతుందనుకుంటే తీవ్రంగా అన్యాయం జరుగుతుందన్నారు. విద్యాశాఖలో చాలీ చాలనీ అతి తక్కువగా వేతనాలతో కీలకంగా పని చేస్తున్నా తమను పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షుడు దామోదర్, వాసంతి, భాను, వీణ, సంపత్, శైలజ, సంతోష్‌రెడ్డి, కృష్ణంరాజు, మాధవి, కాళిదాస్, సంధ్య, సూర్యపాల్ పాల్గొన్నారు.

వేంకటేశ్వర ఆలయంలో స్పీకర్ పూజలు



బాన్సువాడ : టీటీడీ తిమ్మాపూర్‌లో శనివారం స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. శ్రావణమాసం చివరి శనివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు అప్పారావు, ద్రోణవల్లి సతీష్ తదితరులు ఉన్నారు.

పోచారం రామాలయంలో ప్రవచనం

బాన్సువాడ రూరల్: మండలంలోని పోచారం గ్రామంలో శ్రీసీతారామ ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో భాగంగా శనివారం కామారెడ్డి వెంకట్‌దాస్ ప్రభుజీ, సదాశివపేట శివానంద్ ప్రభుజీ ప్రవచనాలు చేశారు. పూజల్లో స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి దంపతులు పాల్గొన్నారు. బాన్సువాడలో ఇస్కాన్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణాలయం నిర్మించడానికి స్థలం కావాలని ప్రతి నిధులు స్పీకర్‌కు వినతి పత్రం అందించారు. గురువినయ్‌కుమార్, సర్పంచ్ రాధ, సాయిరెడ్డి, విజయ్‌గౌడ్, లతీఫ్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం..

సలాబత్‌పూర్ హనుమాన్ ఆలయంలో..



మద్నూర్(జుక్కల్): మండలంలోని సలాబత్‌పూర్ హనుమాన్ ఆలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయంలో సందడిగా మారింది. అర్చకులు విజయ్, అరవింద్, శైలేంద్ర మహారాజ్ పూజలు చేసి, భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు.

సాయి ఆలయంలో..

నస్రుల్లాబాద్: మండలంలోని నెమ్లి గ్రామంలో గల శ్రీ షిర్డి సాయి ఆలయంలో శనివారం భక్తుల సందడి నెలకొంది.

హనుమాన్ ఆలయాలకు పాదయాత్ర



నిజాంసాగర్: హనుమాన్ ఆలయాలకు భక్తులు పాదయాత్రలు చేపట్టారు. మండలంలోని అంజనాద్రి ఆలయం నుంచి ఎంపల్లి ఆలయం వరకు భజన సంకీర్తనలు, భక్తిమార్గంతో పాదయాత్ర చేశారు. అలాగే మండల కేంద్రంలోని ఆంజనేయ స్వామి ఆలయం నుంచి ఎల్లారెడ్డి మండలం కళ్యాణి గ్రామ శివారులో ఉన్న హనుమాన్ ఆలయం వరకు పాదయాత్ర చేశారు. బీఆర్ఎస్ నాయకులు దుర్గారెడ్డి, గంగారెడ్డి, గైని విఠల్, మనోహర్, రమేష్‌గౌడ్, వెంకటేశం, ఆనంద్‌కుమార్, అంజనాద్రి ఆలయ నిర్మాణ కర్త పట్లోళ్ల కిశోర్‌కుమార్ ఉన్నారు.

యజ్ఞంతో ఎన్నో లాభాలు



మద్నూర్(జుక్కల్): యజ్ఞం చేయడం ద్వారా ఎన్నో లాభాలు చేకూరుతాయని పతంజలి యోగా గురువు జుబ్రె సంజు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని గురు ఫంక్షన్ హాల్‌లో శనివారం పతంజలి యోగా పీఠ్ ఆధ్వర్యంలో సామూహిక యజ్ఞం నిర్వహించారు.

ఆలయాల వద్ద అన్నదానం

బాన్సువాడ: బాన్సువాడలోని పలు ఆలయాల వద్ద శనివారం అన్నదానం చేశారు. పెద్ద హనుమాన్, పాత బాన్సువాడ హనుమాన్ ఆలయం, ఓట్లం పరమేశ్వర ఆలయం వద్ద అన్నదానం చేశారు. అంజిరెడ్డి, గడుమల లింగమేశ్వర్ ఉన్నారు.

నస్రుల్లాబాద్: మండల కేంద్రంలోని గండిప్రాంతంలో గల సర్వపూర్ హనుమాన్ ఆలయంలో గ్రామస్తులు అన్నదానం చేశారు. సర్పంచ్ అరిగె సాయిలు, ప్రసాద్, లింగంయాదవ్, అల్లం సాయిలు పాల్గొన్నారు.

శ్రావణమాస ఉత్సవాలు



బాన్సువాడ రూరల్ : బోర్లం శ్రీ ఆది బసవేశ్వర ఆలయంలో శనివారం ఆలయ పీఠాధిపతి సద్గురు శ్రీ సోమలింగ శివాచార్య ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు. శ్రావణ చివరి శనివారం సందర్భంగా గ్రామస్తులు ఆలయానికి ప్రత్యేక పూజలు చేశారు. తెలంగాణ స్టేట్ ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ మటం భిక్షపతి, సౌత్ సెంట్రల్‌జోన్ రైల్వే డైరెక్టర్ కాశీనాథ్ ఆలయాన్ని దర్శించుకుని స్వామీ వారి ఆశీస్సులు తీసుకున్నారు. సర్పంచ్ సరళ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ శ్రావణీ దేవేందర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

డిప్యుటేషన్‌ను రద్దు చేయాలి

మద్నూర్(జుక్కల్): మేనూర్ పశువైద్య అధికారిగా పని చేసిన విజయ్ డిప్యూటేషన్‌ను వెంటనే రద్దు చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బస్సీపటేల్, బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. మేనూర్ పశువైద్య అధికారిగా పని చేసిన బండి విజయ్‌ను ఎలాంటి కారణం లేకుండ బీర్కూర్ మండలంలోని రైతు నగర్‌కు డిప్యూటేషన్‌పై పంపించడం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వం, ఉన్నతాధికారులు వెంటనే డిప్యూటేషన్ రద్దు చేయాలని మాజీ సింగిల్ విండో చైర్మెన్ పాకల్‌వార్ విజయ్ కోరారు. సర్పంచ్‌లు సురేశ్, గఫార్, నాయకులు పండిత్‌రావ్ పటేల్, కంచిన్ హన్మండ్ల, కొండ గంగాధర్, తదితరులున్నారు.

రాజగోపుర నిర్మాణానికి విరాళం

దోమకొండ: మండల కేంద్రంలోని చాముండేశ్వరి ఆలయంలో రాజగోపురం నిర్మాణానికి పలువురు దాతలు శనివారం విరాళాలు అందజేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చెందిన విక్కుర్తి పరశురాం గౌడ్ రూ.11,116 అందజేశారు. భిక్కనూరు మండలం కాచాపూర్ గ్రామానికి చెందిన కామినేని మహిపాల్ రెడ్డి రూ.10,116 లు అందజేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ పాలకుర్తి శేఖర్ తెలిపారు. ఆలయ కమిటీ డైరెక్టర్ రాజిరెడ్డి, అర్చకులు శర్మ ఉన్నారు.

జెండా పండుగా

సదాశివనగర్: మండలంలోని తుక్కోజివాడి గ్రామంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల్లో భాగంగా జెండా పండుగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యువకులు పోటా పోటీగా జెండాను ఎక్కి ఉట్టిని పగులగొట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. యువకులను సర్పంచ్ కడతల రాజమణి, ఉప సర్పంచ్ సంగారావు, ఎంపీటీసీ జయశ్రీ రమేశ్ రావులు అభినందించారు.

బాధితులకు ఆర్థిక సాయం

లింగంపేట: ఇటీవల కురిసిన వర్షాలకు ఇల్లు కూలిపోయిన బాధితురాలుకు రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం ఆర్థిక సాయం, వంట సామగ్రి పంపిణీ చేశారు. రెడ్‌క్రాస్ సొసైటీ మండల అధ్యక్షుడు బొల్లు శ్రీకాంత్ మాట్లాడారు. లింగంపేటకు చెందిన దేశ్‌పేట బాలవ్వకు హైజానిక్ కిట్, వంట సామగ్రి, రూ. 2000 అందజేసినట్లు తెలిపారు. సందీప్‌కుమార్, ప్రవీణ్‌కుమార్, ప్రభాకర్, శంకర్, రవీందర్ పాల్గొన్నారు.

బీబీపేట: మండల కేంద్రానికి చెందిన కొరివి లక్ష్మమ్మ ఇటీవల మరణించడంతో ఎస్ఆర్ ఫౌండేషన్ సభ్యులు శనివారం 50 కేజీల బియ్యంతో పాటు నిత్యావసర సరుకులను అందించారు. వైస్ ఎంపీపీ రవీందర్‌రెడ్డి, నీల స్వామి, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా సాయన్న



లింగంపేట: లింగంపేట మండలం శెట్పల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నీరడి సాయన్నను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయుడగా ఎంపిక చేశారు. శనివారం లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఆయనను సన్మానించి, మెమొంటో, ప్రశంసా పత్రం అందజేశారు. డాక్టర్ బాబురావు, నవీద్ నురాణి, పివి నర్సింహం, నర్సింహం, మురళికృష్ణ, పాల్గొన్నారు.